క్లుప్తంగా

పంటలపై ఏనుగుల దాడి


ఏనుగుల దాడిలో దెబ్బతిన్న అరటి పంట

పులిచెర్ల(కల్లూరు): మండలంలోని కావేటిగారి పల్లె పంచాయతీ కమలాపురం సమీపం ఆచారి ఇళ్ల వద్ద గురువారం తెల్ల వారుజామున ఏను గుల గుంపు పంటలపై దాడి చేసి నష్టం కలిగిం చాయి. అరటి తోటలు, వరిపంటకు ఎక్కువ నష్టం కలిగించాయి. ఏడు ఏనుగుల గుంపు వచ్చిన నట్లు రైతులు తెలిపారు. అటవీ అధికా రులు స్పందించి ఏనుగుల బారి నుంచి పం టలను కాపాడాలని విజ్ఞప్తి చేశారు.

జేఏసీ నిరసన

పలమనేరు: స్థానిక ఎన్‌జీవో కార్యాలయం వద్ద గురువారం జేఏసీ నాయకులు ఆందోళన చేశారు. చైర్మెన్ ఆనంద్‌బాబు మాట్లాడుతూ, ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో తమ సమ స్యలను ప్రభుత్వం పట్టించుకోవాలని కోరారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు రావాల్సిన ఆర్థిక ప్రయోజనాలపై దృష్టి సారిం చి పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్ర మంలో నాయకులు రమణ, వెంకటక్రిష్ణయ్య, లక్ష్మీపతి, పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.

గాంధీనగర్‌లో క్షయ సర్వే


టీబీ సర్వే చేస్తున్న అధికారులు, సిబ్బంది

పలమనేరు: మున్సిపాలిటీలోని గాంధీనగర్‌లో గురువారం వైద్యాధికారి నిరంజన్‌కుమార్ క్షయ సర్వే నిర్వహించారు. 60 ఏళ్లు నిండిన వారు విధి టీబీ వాక్సిన్ వేసుకోవాలని కోరారు. టీబీ లక్షణాలున్న వారిని గుర్తించి స్థానిక ఆస్పత్రిలో ఉచిత వైద్యసేవలు అందిం చనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో సబ్‌యూనిట్ ఆఫీసర్ జయశంకర్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

మృతురాలికి నివాళి


నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ

గంగవరం: మండలంలోని చిన్నమనాయనిప ల్లెకు చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు వెంక టరమణ భార్య రేణుకమ్మ(41) బుధవారం మృతి చెందింది. ఇది తెలుసుకున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ గురువారం ఆ గ్రామానికి వెళ్లి రేణుకమ్మ మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మృతురాలి భర్త, కుటుంబసభ్యులను పరామర్శించారు. కార్యక్ర మంలో ఏఎంసీ మాజీ చైర్మన్ ప్రహ్లాద, ఎంపీ టీసీ శ్రీధర్, సచివాలయాల మండల కన్వీనర్ వినోద్‌రెడ్డి, నాయకులు పవన్‌కుమార్, రాఘవ తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం


నగదు అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్

కుప్పం: స్థానిక 14 వార్డులో వైఎస్సార్ అభిమాని వెంకటేష్ (ఛాన్‌బాషా) మృతి చెం దాడు. ఇది తెలుసుకున్న ఎమ్మెల్సీ భరత్ సూచనతో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్, వైస్ చైర్మన్ మునుస్వామి గురువారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. అంత్యక్రియల నిమిత్తం రూ.10వేలను అందజేశారు.

దుస్తులు, పాదరక్షలు పంపిణీ



పెద్దపంజాణి: కుష్ఠు వ్యాధి నుంచి విముక్తి పొం దిన ఇద్దరికి దుస్తులు, ఎంసీఆర్ చెప్పులు, టవల్, బెడ్‌షీట్ మొదలైనవి పంపిణీ చేసినట్లు డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ దేవదాసు చెప్పారు. గురువారం మండలంలోని చలమం గళం, ముత్తుకూరులో బాధితులకు వీటిని ఇచ్చినట్టు తెలిపారు. కార్యక్రమంలో పెద్దపం జాణి వైద్యాధికారి మురళి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కరుణాకర్, ఎంఎల్‌హెచ్‌పీ ధనలక్ష్మి, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

నేడు సచివాలయ భవనం, ఆర్బీకే ప్రారంభం

వి.కోట: మండలంలోని తోటకనుమ పంచా యతీలో శుక్రవారం ఉదయం 9 గంటలకు గ్రామ సచివాలయ భవనం, వైఎస్సార్ రైతు భరోసా కేంద్రాన్ని ఎమ్మెల్యే వెంకటేగౌడ ప్రారంభిస్తారని ఎంపీపీ యువరాజు గురు వారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రజాప్రతిని ధులు, అధికారులు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు హాజరు కావాలని ఆయన కోరారు.

అన్ని మున్సిపాలిటీల్లో సోలార్ పవర్ ప్లాంట్లు

- పుంగనూరు మున్సిపాలిటీకి ఏటా రూ.1.20 కోట్లు ఆదా
- మరో 30 ఏళ్లు సౌర విద్యుత్ ఇస్తాం
- సోలార్ పవర్ ప్లాంట్ ప్రారంభంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వెల్లడి
- రూ.14.50 కోట్లతో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం


సోలార్ ప్లాంట్‌ను ప్రారంభించి పరిశీలిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, పక్కన ఎంపీ రెడ్డెప్ప

పుంగనూరు: పట్టణం, మండలంలోని వివిధ ప్రాం తాలలో రూ.14.50 కోట్లతో పూర్తి చేసిన పలు అభి వృద్ధి పనులను మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచం ద్రారెడ్డి గురువారం చిత్తూరు ఎంపీ రెడ్డెప్ప, ట్రాన్స్‌కో ఎస్‌ఈ కృష్ణారెడ్డితో కలసి ప్రారంభోత్స వాలు చేశారు. నియోజకవర్గంలో కపాడంమిట్టప ల్లెలో టీఅండ్‌డీ నిధులు రూ.1.47 కోట్లతో నిర్మిం చిన ట్రాన్స్‌ఫార్మర్ రిపేరు సెంటర్(విద్యుత్ నియం త్రికల మరమ్మతుల) కేంద్రం, ఆరడిగుంట,గోపిశె ట్టిపల్లెలో పీఎఫ్‌సీ నిధులు రూ.6.44 కోట్లతో నిర్మిం చిన 33/11 కేవీ సబ్‌స్టేషన్లు, పట్టణంలోని సమ్మ ర్‌స్టోరేజ్ వద్ద రూ.5.90 కోట్లతో ఒక మెగావాట్ సామర్థ్యం గల సోలార్ పవర్ ప్లాంట్‌ను ప్రారంభిం చారు. అలాగే స్థానిక 3వ వార్డు శాంతినగర్‌లో గృ హాల మీదుగా వెళ్తున్న 33కేవీ విద్యుత్ లైను మార్పు చేసేందుకు మంత్రి పెద్దిరెడ్డి భూమి పూజ చేశారు. మంత్రి పెద్దిరెడ్డి మాట్లాడుతూ, సోలార్ పవర్ ప్లాం ట్ మూలాన మున్సిపాలిటీకి ఏటా రూ.1.20 కోట్లు కరెంటు బిల్లు ఆదా అవుతుందన్నారు. ఈ ప్రాజెక్టు లతో మరో 30ఏళ్లు పాటు పట్టణానికి నాణ్యమైన విద్యుత్ ఇస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని మున్సిపాలిటీలలో సోలార్‌ప్లాంట్లు ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. గతంలో ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మ తుల కోసం మరమ్మతుల కోసం ఇబ్బందుల నడుమ దూరప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేదని, పుం గనూరులో మరమ్మతుల కేంద్రం ఏర్పాటు చేయ డంతో ఇక ఇక్కట్లేవీ ఉండవని రైతులు మంత్రికి కృ తజ్ఞతలు తెలిపారు. అలాగే సమ్మర్‌స్టోరేజ్‌ను మం త్రి పరిశీలించి నీటి మట్టంపై ఆరాతీశారు.

పచ్చదనంతో పర్యావరణాన్ని రక్షిద్దాం

ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి, పర్యా


మొక్కలు నాటి నీరుపోస్తున్న మంత్రి

వరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని మం త్రి పిలుపునిచ్చారు. సమ్మర్‌స్టోరేజ్ ట్యాంకు వద్ద సోలార్ పవర్ ప్లాంట్‌ను ప్రారంభించిన అనం తరం ఆయన మొక్కలు నాటి నీరు పోశారు. ప్రతి ఒక్కరూ ఇంటి ఆవరణతో పాటు పొలాల వద్ద మొక్కలను పెంచాలన్నారు. కార్యక్రమంలో ఎం పీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి, కమిషనర్ నరసింహప్ర సాద్, మున్సిపల్ చైర్మన్ అలీమ్‌బాషా, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి, పీకేఎం ఉడా చైర్మన్ వెంకటరెడ్డి యాదవ్, రాష్ట్ర జానపదకళల సంస్థ చైర్మన్ కొండవీటి నాగభూషణం, జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ అమ్ము, మండల సచివాలయాల కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ చెంగారెడ్డి, నియోజకవర్గ పార్టీ పరిశీలకులు జింకా వెంకటాచ లపతి, బోయకొండ ఆలయ చైర్మన్ నాగరాజారెడ్డి, డైరెక్టర్ శివప్రసాద్, సీజీఎం చలపతి, ట్రాన్స్‌కో ఈఈ శ్రీనివాసమూర్తి, మహేష్‌రెడ్డి, తహసీల్దార్ సుబ్రమణ్యంరెడ్డి, ఎంపీడీఓ మునిరెడ్డి, కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఐదుగురికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

మండలంలోని గూడూరుపల్లెకు చెందిన ఆర్.ము నిలక్ష్మికి రూ.1.20 లక్షలు, అగ్రహారానికి చెందిన జయమ్మకు రూ.లక్ష, ఆరడిగుంటకు చెందిన జి.రె డ్డెప్పకు రూ.లక్ష, చంద్రమాకులపల్లెకు చెందిన నారాయణకు రూ.55 వేలు, వై.సునీలకు రూ.23 వేల చొప్పున ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన చెక్కులను మంత్రి పంపిణీ చేశారు.


చెక్కులు పంపిణీ చేస్తున్న మంత్రి పెద్దిరెడ్డి

వాటర్ బిల్లులకు రూ.3.70కోట్లు విడుదల


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ భరత్

- మండల సమావేశంలో ఎమ్మెల్సీ భరత్‌కు అధికారుల కృతజ్ఞతలు
- తాగునీటి ఎద్దడి నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలన్న భరత్

రామకుప్పం: మండలంలో దీర్ఘకాలంగా వేధిస్తున్న వాటర్ బిల్లుల సమస్య ఎమ్మెల్సీ భరత్ కృషితో పరి ష్కారమైందని, మండలానికి రూ.3.70కోట్ల పెం డింగ్ వాటర్ బిల్లులు మంజూరయ్యాయని అధికా రులు వెల్లడించారు. వాటర్ బిల్లులు మంజూరు చేయాలని ఇటీవల ఆందోళన సైతం చేశారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్సీ భరత్ ఉన్నతాధికారులు, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో బిల్లులు మంజూరుయ్యాయి. గురువారం స్థానిక మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీపీ సుబ్రమణ్యం అధ్యక్షతన మండల సాధారణ సర్వసభ్య సమావేశంలో ప్రధా నంగా వాటర్ బిల్లుల మంజూరును అధికారులు ప్రస్తావించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ భరత్ మాట్లాడుతూ, మండలంలో ఇప్పటివరకు ఎక్కడా తాగునీటి సమస్యలు లేవని, అయినప్పటికీ రానున్న వేసవిలో దృష్టిలో ఉంచుకుని తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకో వాలని ఆదేశించారు.అలాగే అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు మరింత మరింత చేరువయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాల న్నారు. స్థానిక ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకుని అభివృద్ధి పనులను వేగవంతం చేయా లన్నారు. అలాగే మండలంలో పెండింగ్‌లో ఉన్న ఇళ్ల నిర్మాణ పనుల బిల్లులను హౌసింగ్ అధికారులు మంజూరు చేయాలని సభ్యులు కోరారు. ఫైనల్ బిల్లులు, సిమెంటు బస్తాలు మం జూరు కాకపోవడంతో లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నట్లు సర్పంచ్ రాజ్‌గోపాల్ అధికారుల దృ ష్టికి తీసుకువచ్చారు. ప్రతి ఊరిలో జగనన్న ఆరోగ్య సురక్ష-2 వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్టు వైద్యులు చెప్పారు. ఇప్పటివరకు 37 మంది వృద్ధులకు కం టి పరీక్షలు నిర్వహించి కళ్లద్దాలు ఇచ్చామన్నారు. కస్తూర్బా పాఠశాలలో నీటి సమస్యను పరిష్కరిం చాలని సభ్యులు కోరారు. సమావేశంలో జెడ్పీటీసీ సభ్యుడు నితిన్ రెడ్డి, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు మురళీకృష్ణ, సర్పంచ్ విజలాపురం బాబురెడ్డి, మండల కో-ఆప్షన్ సభ్యుడు బరక తుల్లా, పార్టీ కో-కన్వీనర్ చంద్రారెడ్డి, సింగిల్‌విం డో అధ్యక్షుడు వేణప్పగౌడు,ఎంపీడీఓ రాధాకృష్ణ, డిప్యూటీ తహసీల్దార్ దిలీప్,ఎంపీటీసీ సభ్యులు,స ర్పంచ్‌లు, అధికారులు పాల్గొన్నారు.

రథసప్తమి వేడుకల్లో ఎంపీ, ఎమ్మెల్యే



గంగవరం: మండలంలోని షిరిడీ సాయిబాబా ఆలయం 25వ వార్షికోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. తొలుత ఆలయంలో సాయినాథునికి ఉదయం నుంచి అర్చకులు విశేష పూజలు చేశారు. నియోజకవర్గం నలుమూలల నుంచి భక్తులు పెద్దసంఖ్యలో వచ్చి దర్శించుకున్నారు. రాత్రి సాయి నాథుని పల్లకీ సేవ, రథసప్తమి వేడుకలకు చిత్తూరు ఎంపీ రెడ్డెప్ప, ఎమ్మెల్యే వెంకటేగౌడ హాజరయ్యారు. ఆలయ ప్రతినిధులు వారిని శాలువాలతో సత్కరిం చారు. బాబా ప్రత్యేక దర్శనం కల్పించి తీర్థప్రసా దాలు అందజేశారు. పల్లకీసేవ ఎదుట కోలాటాలు, భజనబృందాలు అలరించాయి. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ ప్రహ్లాద, వాణి విద్యాసంస్థల అధినేత క్రిష్ణమూర్తిరెడ్డి, సర్పంచుల సంఘం మం డల అధ్యక్షుడు గిరిరాజారెడ్డి, మామడుగు సర్పంచ్ భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి


సంత్ సేవాలాల్ మహరాజ్ చిత్రపటాన్ని ఊరేగిస్తున్న సుగాలీ నాయకులు

పుంగనూరు: బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ 285 జయంతి వేడుకలను గురువారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. అడహక్ కమిటీ సభ్యులు బాణావత్ మునీంద్రనాయక్, నాగేనాయక్ , ఈశ్వర్‌నాయక్ ఆధ్వర్యంలో సంత్ సేవాలాల్ మహరాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి పాలాభిషేకం చేశారు. అనంతరం పట్టణం లోని ఊరేగింపు చేశారు. సుగాలిమిట్ట పరిధిలోని 7 తాండాల ఆధ్వర్యంలో సేవాగడ్ వద్ద భోగ్‌బండా ర్‌తో పాటు అన్నదానం చేశారు. కార్యక్రమంలో మూడే రెడ్డినాయక్, రాజునాయక్, మునినాయక్, కృష్ణానాయక్, ప్రభాకర్‌నాయక్, శ్రీరాములునా యక్, గణేష్‌నాయక్, వాసునాయక్, రమణ నాయక్, మునిరామ్‌నాయక్, దేశనాయక్, హీరోనా యక్, దొరస్వామినాయక్, మోహన్‌నాయక్, వెంక టరమణనాయక్, రెడ్డెప్పనాయక్, రమణనాయక్, నాగరాజు నాయక్, బాలాజినాయక్ తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే సర్వతోముఖాభివృద్ధి


విద్యార్థులకు బహుమతులిస్తున్న పవన్‌కళ్యాణ్

పెద్దపంజాణి: విద్యతోనే సర్వతోముఖాభివృద్ధి సాధ్యమని వీ.కోటకు చెందిన ఎండీహెచ్ ఫౌండే షన్ అధినేత పవన్ కళ్యాణ్ అన్నారు. గురువారం మండలంలోని శంకర్రాయలపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విజయం నాదే కార్యక్రమాన్ని నిర్వ హించారు. విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లా డారు. విద్య ఆవశ్యకత గురించి వివరించారు. 2023-24 విద్యా సంవత్సరంలో ప్రతిభ కనబ రచిన 20 మంది విద్యార్థులకు బహుమతులు అం దజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం వేదవతి, సంస్థ సభ్యులు రోహిత్ కుమార్, నరేంద్రకుమార్, ఉపా ధ్యాయులు పాల్గొన్నారు.

కర్ణాటక మద్యం స్వాధీనం


నిందితుడి అరెస్ట్ చూపుతున్న ఎస్ఐ ప్రతాప్‌రెడ్డి

గంగవరం: రూ.40వేల విలువ చేసే కర్ణాటక మద్యం అక్రమ రవాణా చేస్తున్న వ్యక్తిని గంగవరం పోలీసులు అరెస్ట్ చేశారు. ఎస్ఐ ప్రతాప్‌రెడ్డి కథనం .. మండలంలోని కుక్కలదొడ్డి క్రాస్ వద్ద గురు వారం ఎస్ఐ తన సిబ్బందితో వాహనాలను తనిఖీ చేశారు. కర్ణాటక వైపు నుంచి బైక్‌లో వస్తున్న వ్యక్తిని ఆపి తనిఖీ చేశారు. బైక్ వెనుక రెండు సంచుల్లో 10 కేసులు కర్ణాటక మద్యం తెస్తున్నట్టు గుర్తించి అతడిని అరెస్ట్ చేశారు. పోలీసుల ప్రాథమిక విచార ణలో నిందితుడు బైరెడ్డిపల్లె చప్పిడిపల్లెకు చెందిన శరవణకుమార్ అని, కర్ణాటక రాష్ట్రం తిప్పిదొడ్డిలోని ఎస్‌ఎల్‌వీ వైన్‌షాప్ నుంచి ఈ మద్యం తెస్తున్నట్టు తేలింది. నిందితుడితో పాటు మద్యం షాపు ఓనర్ శివపై కేసు నమోదు చేశారు.

వైఎస్సార్‌సీపీ యూత్ విభాగ కార్యాలయం ప్రారంభం


నూతన కార్యాలయంలో యూత్ విభాగం నాయకులు

పలమనేరు: పట్టణంలోని ఏటీఎం సర్కిల్ సమీపం లో వైఎస్సార్‌సీపీ రూరల్ మండల యూత్ విభాగం కార్యాలయాన్ని ఆస్పత్రి కమిటీ చైర్మన్ ఆర్ చెంగా రెడ్డి గురువారం ప్రారంభించారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపుకోసం యూత్ కృషి చేయాలని ఆయన కోరారు. అనంతరం అనాథాశ్రయంలో అన్నదానం చేశారు. రూరల్ మండల యూత్ అధ్య క్షుడు కల్లాడు రామచంద్రారెడ్డి, సర్పంచులు మున స్వామి, గోవిందు, మనోజ్‌రెడ్డి పాల్గొన్నారు.

వీధి కుక్కల పట్టివేత


రంగాపురంలో కుక్కలను పడుతున్న ప్రత్యేక సిబ్బంది

పలమనేరు: పట్టణంలో వీధి కుక్కల పట్టివేతకు గురువారం పూనుకున్నారు. గత మున్సిపల్ సమా వేశాల్లో వీధికుక్కల బెడదను సభ్యులు ప్రస్తావిం చడం విదితమే. ఈ నేపథ్యంలో మున్సిపల్ చైర్‌ప ర్సన్ చాముండేశ్వరి..వీధికుక్కలను పట్టివేతను అత్యవసరంగా చేయాలని ఆదేశించడంతో అధికా రులు రంగంలోకి దిగారు. పట్టుకున్న వీధికుక్కలకు తిరుపతిలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్లను చేసి ఆ తర్వాత వాటి ఆవాస ప్రాంతాల్లో వదిలేయను న్నట్టు మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి తెలిపారు. రోజుకు 30 కుక్కలను పట్టి ప్రత్యేక వాహనంతో తిరుపతిలోని అనిమల్ కేర్ కేంద్రానికి తరలించను న్నట్టు చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ గుల్జార్, రవి, పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు.


మీడియాతో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ చాముండేశ్వరి

అక్రమ లేఔట్‌లకు నోటీసులు


నోటీసు బోర్డును ఏర్పాటు చేస్తున్న సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి

శాంతిపురం: మండలంలోని కెనమాకులపల్లె పం చాయతీలో అక్రమంగా ఏర్పాటు చేస్తున్న రెండు అక్రమ లేఔట్లకు అధికారులు నోటీసులు జారీ చేశారు. కెనమాకులపల్లె-ఎద్దులపల్లె మధ్య, గడ్డూ రు-బోయనపల్లె మధ్య అనుమతి లేకుండా రెండు లేఔట్‌లను రియల్టర్లు ఏర్పాటు చేస్తున్నారు. దీనిని స్థానిక సర్పంచ్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువె ళ్లారు. వారి ఆదేశాలతో గురువారం సర్పంచ్ ఏవీ జయరాం, పంచాయతీ కార్యదర్శి అశ్వర్థనారా యణ ఆయా లేఔట్లలో నోటీసు బోర్డులు ఏర్పాటు చేయడంతోపాటు రియల్టర్లకు కూడా నోటీసులు జారీ చేశారు. చట్టబద్ధంగా చర్యలు తీసుకుం టామని అందులో హెచ్చరించారు.

రేపు జాబ్‌మేళా

చిత్తూరు కలెక్టరేట్ : ప్రముఖ సంస్థల్లో ఉద్యోగాల భర్తీకి ఈ నెల 17న పుత్తూరు రోడ్డులో ఉన్న జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్‌మేళా నిర్వహించ నున్నట్టు జిల్లా ఉపాధికల్పనా అధికారిణి పద్మజ ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులను 8 ప్రముఖ కంపెనీల ప్రతినిధులు ఇంటర్వ్యూ చేస్తారని, టెన్త్ నుంచి డిగ్రీ వరకు చదివిన 18 నుంచి 35 ఏళ్ల లోపు జిల్లాలోని నిరుద్యోగులు పాల్గొనవచ్చన్నారు.

పోలీస్ స్టేషన్ తనిఖీ


రికార్డులను పరిశీలిస్తున్న డీఎస్పీ శ్రీనాథ్

రామకుప్పం: స్థానిక పోలీస్‌స్టేషన్‌ను గురువారం కుప్పం డీఎస్పీ శ్రీనాథ్ తనిఖీ చేశారు. స్టేషనులో రికార్డులను పరిశీలించారు. పెండింగ్ కేసుల్లో అరె స్టులపై ఆరా తీశారు. శాంతిభద్రతల విషయంలో పోలీసులు కఠినంగా వ్యవహరించాలన్నారు. రాబోవు ఎన్నికల్లో పోలీసులు అనుసరించాల్సిన విధి విధానాలను మాట్లాడారు. కార్యక్రమంలో కుప్పం రూరల్ సీఐ ఈశ్వర్‌రెడ్డి, ఎస్ఐ శివకుమార్ పాల్గొన్నారు.

ఓటుహక్కుపై అవగాహన


ఈవీఎంలతో అవగాహన కల్పిస్తున్నఅధికారులు

పలమనేరు: ఓటుహక్కుపై గురువారం స్థానిక కాకా తోపులోని నాలుగు పోలింగ్ కేంద్రాల్లో నోడల్ ఆఫీసర్ ఖాదర్ మొహిద్దీన్, సిబ్బంది అవగాహన కల్పించారు. ఓటు హక్కు ఎలా వినియోగించుకో వాలి? ఓటర్ స్లిప్ ఎలా పొందాలి? ఎన్నికల కార్డు, బూత్‌లో ఓటు ఎలా వేయాలో ఈవీఎంల ద్వారా మాక్ పోలింగ్‌తో తెలియజేశారు. బీఎల్వోలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ముగిసిన కుంభాభిషేక వేడుకలు


కల్యాణోత్సవం నిర్వహిస్తున్న వేదపండితులు


పూజలో రామచంద్రనాయుడు దంపతులు

పూతలపట్టు: మండలంలోని పేటమిటలో నూతన శ్రీ కోదండరామస్వామి ఆలయ ప్రతిష్ఠ, కుంభాభిషే కం అంగరంగ వైభవంగా నిర్వహించారు. గురు వారం ఉదయం ఆలయ చైర్మన్ గల్లా రామచంద్రా నాయుడు చేతులమీదుగా సీతారామ లక్ష్మణ సమేత ఆంజనేయ స్వామి విగ్రహాలను ప్రతిష్టించారు. గల్లా జయదేవ్, అరుణకుమారి, గొరినేని రమాదేవి చేతు లమీదుగా సీతారామ కల్యాణ మహోత్సవాన్ని నిర్వ హించారు. భక్తుల శ్రీరామ నామస్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది.

ఆధునిక పద్ధతులను పాటిస్తే అధిక దిగుబడులు


సదస్సుకు హాజరైన రైతులు


మాట్లాడుతున్న జిల్లా ఉద్యానశాఖ అధికారి మధుసూదనరెడ్డి

చౌడేపల్లె: టమాట సాగులో రైతులు ఆధునిక పద్ధ తులను పాటిస్తే అధిక దిగుబడులు పొందవచ్చని జిల్లా ఉద్యానవన శాఖాధికారి మధుసూదన్‌రెడ్డి అన్నారు. గురువారం పాదలపల్లె సమీపంలోని మోహన్‌రెడ్డి నర్సరీ వద్ద ఉద్యానశాఖ నియోజకవ ర్గంలో ఆరు మండలాల టమాట రైతులకు అవగా హన సదస్సు నిర్వహించింది. ఈ సదస్సుకు శాస్త్ర వేత్తలు డాక్టర్ వెంకట రమణప్ప, డాక్టర్ శ్రీధర్ (బెంగళూరు) హాజరై, టమాట పంట సాగుచేసే విధానం, దుక్కి దున్నకం, ఎరువులు, సస్యరక్షణ, మందుల పిచికారీ, పంట దిగుబడి , గ్రేడింగ్ విధా నంపై అవగాహన కల్పించారు. ప్రధానంగా ఈ ప్రాంతాల్లో ఉర్లగట్ట రోగం, బాక్టీరియా విల్ట్, కాయ కుళ్లు తెగులు, సూదిపురుగు బెడద తీవ్రంగా ఉం దని రైతులు అధికారుల దృష్టికి తెచ్చారు. ఉర్ల గట్ట రోగం నివారణకు టైమిథోమార్ప్ 1గ్రాము మాంకో జెబ్ 2గ్రాములు, లేదా అజాక్సిస్ట్రోబిన్ 1గ్రాము, క్లోరోథాలోనిల్ 2గ్రాములు లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలన్నారు.బ్యాక్టీరియా విల్ట్ నివార ణకు స్ట్రెప్టోమైసిన్ 2గ్రాములు, కాపర్ ఆక్సిక్లోరైట్ 3గ్రాములు, లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాల ని, అలాగే కాయ కుళ్లు తెగులు నివారణకు బావిస్టిన్ 1గ్రాము, టాప్సిన్ 2గ్రాములు, పోలియో గోల్ట్ 2గ్రాములు లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలని సూచించారు. సూది పురుగు నివారణకు ఫెరమోన్ ఎరలను పొలంలో అమర్చాలన్నారు. సమావేశంలో హెచ్‌ఓలు సంతోషికుమారి, లక్ష్మీ ప్రసన్న, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.